06ATP27_06ATP27.qxd 13-03-2025 PM 10:30 Page 1



# భక్తుల కోలాహలం నడుమ క్షేత్రానికి చేరుకున్న ప్రభ

బత్తలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



పెళ్లికొడుకుగా ఊరేగింపు నిర్వహిస్తున్న కాటమయ్యస్వామి



కాటికోటేశ్వర క్షేత్రానికి తరలివెలుతున్న కాటమయ్య స్వామి ప్రభ

కాటి కోటేశ్వరక్షేత్రంలో ఐదు రోజులు పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా కాటమయ్య స్వామి ప్రభను అందంగా అలంకరించి భారీ ఊరేగింపుతో గురువారం రాత్రి పది గంటలకు క్షేత్రానికి తరలించారు. మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలోని కాటి కోటేశ్వరక్షేత్రంలో కాటమయ్యస్వామి బ్రహ్మోత్సవాలు. వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం స్వామి మూలస్థానమైన ఈదుల ముగ్దూరు గ్రామం నుండి కాటమయ్యస్వామి ఉత్సవ విగ్రహాన్ని అందంగా వివిధ పూలతో అలంకరించారు. కాటమయ్య స్వామిని పెళ్లికొడుకు తరహాలో అలంకరించి గ్రామంలోకి తీసుకువచ్చారు. అనంతరం గుర్రం, ఏనుగు, ఎద్దు వాహనంపై స్వామిని అలంకరించి గ్రామస్థులు పల్లకిలో క్షేత్రానికి తీసుకువచ్చారు. భక్తులు కాటమయ్య. స్వామి గోవింద గోవింద అంటూ నినాదాలు చేసుకుంటూ స్వామి వెంట క్షేత్రానికి చేరుకున్నారు. దీంతో కాటమయ్య స్వామి నామంతో క్షేత్రం మారుమోగింది. భక్తులు నారికేశాలను సమర్పించుకున్నారు.. గురవయ్యల విన్యాసాలు పలువురిన ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ముషూరు గ్రామంలో సాయంత్రం నరసింహరెడ్డి, ఓబిరెడ్డి, పాటిల్ ఓబిరెడ్డి, ఆనందరెడ్డి, మల్లిబార్జునరెడ్డి, గంగాధర్రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగిరెడ్డి. చిట్టిబాల మనోహర్ రెడ్డి, నారాయణరెడ్డి, కరణం సూర్యప్రకాష్ రావుతోపాటు పలువురు గ్రామ పెద్దలు ఆలయ ధర్మకర్త ముద్దూరు సుధాకరరెడ్డి ఇంటి వద్దకు చేరుకుని సమావేశమయ్యారు. వారి ఆధ్వర్యంలో స్వామి ప్రభను, గ్రామోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. స్వామి వెంట ఆలయదర్శరర్తలు సుధాకరరెడ్డి, మాజీ సర్పంచు చెడిపోతుల గోపాల్, ఎం.నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీ సూర్యప్రకాష్ రావుతోపాటు పలువురు గ్రామపెద్దలు ఉన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనం నందు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకల సందర్భంగా ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆరాధ్య ,ఈఓఆర్డి నాగముని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కడప జిల్లాలో కుమ్మరి కులంలో జన్మించిన ఆమె మల్ల రామాయణం తదితర అనేక రచనలను చేసి ప్రఖ్యాతిగాంచినట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఆమె కవిత్రిగా పనిచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈ జగదీష్ జాతీయ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, హెన్రీ అరుణ కుమార్,గంగప్ప, కంప్యూటర్ ఆపరేటర్లు రాహిత్, జయరంగప్ప మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2 లక్షల ఖాతాల్లో.. వందలాది ఎకరాలు

- పట్టా భూములు ప్రభుత్వ భూమిగా మారడమే ఈ రెండు లక్షల ఖాతా - జెసి లాగిన్‌లో ఉన్నాయి రికార్డులు ఇస్తే సరి చేస్తాం.. తహశీల్దారు సుబ్బారావు

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

గతంలో ప్రభుత్వం రైతులకు సంబంధించిన భూములకు 1బి ఉంటే ఆ 1బిలకు ఆధార్ లింక్ చేయడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ సందర్భంలో ఇతర ప్రాంతాల్లో ఉన్న అందుబాటులోలేని రైతులకు సంబంధించి తమ పట్టా భూములను ప్రభుత్వ భూములుగా మార్చేసి సదరు భూములను 2 లక్షల ఖాతాల్లోకి చేర్పించడంతో వందలాది మంది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సొంత భూమి అయిన దానికి పట్టా పాసుపుస్తక ం తీసుకోవడానికి వీలు లేదు. సదరు భూములకు ప్రభుత్వం అందించే పంట రుణాలు కానీ, ఇన్‌పుట్ సబ్సిడి కానీ, ఇన్సురెన్స్, పీఎం కిసాన్, సబ్సిడి ఎరువులు, విత్తనాలు, మందులు, పనిముట్లు, ట్రాక్టర్లు, పిల్లర్లు పొందలేక పూర్తిగా నష్టపోతున్నారు. అలాంటి రైతుల సొంత బూములు అధికారుల తప్పిదాల వల్ల ప్రభుత్వ భూమిగా మార్చి 2 లక్షల ఖాతాల్లో చేర్పించారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే జెసి లాగిన్‌లో వాటిని సరిచేయాలి, జాయింట్ కలెక్టర్ లాగిన్‌కు రైతుల సమాచారాన్ని పంపాలంటే రైతులకు సంబంధించి 1బిలతోపాటు లింక్ డాక్యుమెంట్లు, ఇసి రైతుల దగ్గర ఉన్న రికార్డులను తహశీల్దారుకు సమర్పిస్తే వాటిపై రిపోర్టు రాసి జేసి లాగిన్‌కు పంపుతామని అక్కడ వాటిని సరి చేసి రైతులకు న్యాయం చేస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు సుబ్బారావు కోరారు.

## అసైన్డ్ భూములకు కొత్త పాసుపుస్తకాలకు భూ ఆధార్ లేదా..?

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

ప్రభుత్వం అన్నింటికీ ఎలా అయితే ప్రతి వ్యక్తికి ఆధార్ అవసరం ఉంటుందో విద్యార్థులతోపాటు ఇతర సాధారణ వ్యక్తులు ఎక్కడికి పోయినా ఆధార్ తప్పనిసరి అంటున్నారు. అందుకు సమాంతరంగా భూ ఆధార్‌కార్డును ప్రభుత్వం ఇస్తోంది. భూ ఆధార్‌కార్డు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో పట్టా భూములు ఉన్నవారికి ప్రత్యేకంగా భూ ఆధార్ నెంబర్‌ను కేటాయిస్తుంది. ఇప్పటికే వందలాది మంది రైతులు ఈ భూ ఆధార్‌ను పొందారు. ఈ భూ ఆధార్ ఉంటేనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్, పిఎం కిసాన్, రైతు భరోసా, పంట రుణాలు, సబ్సిడి విత్తనాలు, ఎరువులు, మందులు, సబ్సిడి ట్రాక్టర్లు, పనిముట్లు, మినీ ట్రాక్టర్లు, పిల్లర్లు, ఇలాంటివి ఏవి అవసరమైనా ప్రభుత్వం ఇక భూ ఆధార్‌ను అడుగుతుంది. పట్టా ఉన్న రైతులకు ఎలాంటి సమస్య లేకుండా భూ ఆధార్ చేసుకుంటున్నారు. కానీ వేలాది ఎకరాల అసైన్డ్ భూములు ఆరు నెలల కింద కొత్తగా పాసుపుస్తకాలు తీసుకున్న రైతులకు ఈ భూ ఆధార్ కావడం లేదని, అవి ఓపెన్ కావడం లేదని రైతు సేవా కేంద్రం ఉద్యోగులు అంటున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని డీ పట్టా భూములతోపాటు పట్టాదారు పాసుపుస్తకాలు కొన్న రైతులకు సైతం భూ ఆధార్‌ను చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## ఆక్రమణదారులకు నోటీసులు జారీ

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని సర్వే నెంబర్ 530లోని ప్రభుత్వ భూమిలో జరిగిన ఆక్రమణలపై తహశీల్దార్ ఓబులేసు నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ కార్యాలయం సమీపంలో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద, సబ్ జైల్ సమీపంలో, కోర్టు కాంప్లెక్స్ ప్రహరీ సమీపంలో 17 మంది ప్రభుత్వ భూమిలో షెడ్లు తదితర వాటిని ఏర్పాటు చేసుకున్నారు. దీంతో అందిన ఫిర్యాదుల మేరకు రెవిన్యూ శాఖ తగు చర్యలు చేపట్టింది. ఈ మేరకు తహశీల్దార్ వారికి నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ చట్టం మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పరిశ్రమకు ప్రకటించిన బడ్జెట్ కార్మికుల వేతనాలకే ఖర్చుపెట్టాలి...!

ధర్మవరం, మార్చి 13 (ప్రభాతవార్త)




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ కార్మికుల వేతనాలకు, పరిశ్రమ నడపడానికి మాత్రమే ఖర్చుపెట్టాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్నలు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేటాయించిన బడ్జెట్ కేవలం గతంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులకోసం మాత్రమే కేటాయించాలన్నారు. కార్మికుల వేతనాల కోసం కానీ ముడి సరుకులు కొనుగోలు చేయడానికి కానీ కేటాయించరాదని, కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయరాదని కేంద్రమంత్రి కండిషన్స్ పెట్టడం జరిగిందన్నారు. పరిశ్రమ నడవాలం టే పాత బకాయిలు చెల్లించడం ఒకటే కాదని, పరిశ్రమలో ఉత్పత్తుల కోసం కష్టపడుతున్న కార్మికుల వేతనాలను కూడా చెల్లించాలని, పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర సిబ్బంది వేతనాలు చెల్లించే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. అలా కాకుండా కేవలం పాత బకాయిల కోసమే కేంద్ర ప్రభుత్వంబడ్జెట్ కేటాయించి విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం బడ్జెట్ కేటాయించామని చెప్పడం, కార్మికులను పరిశ్రమను నట్టేట ముంచేయడమే తప్పా మరొకటి కాదన్నారు. ఇప్పటికైనా పరిశ్రమ అభివృద్ధి కోసం అవసరమైన బడ్జెట్ను కేటాయిం చి ప్రస్తుతం ప్రకటించిన బడ్జెట్ను కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాల చెల్లింపుల కోసం, ముడిసరుకు కొనడానికి ఉపయోగించాలననిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కో కన్వీనర్లు అయూబ్ఖాన్, ఎల్ ఆదినారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి పాల్గొన్నారు.

## అక్రమార్కులతో కుమ్మకై నిర్మాణాలకు లోపాయి కారిగా సహకరిస్తే సహించేది లేదు...!

తాసిల్దార్‌తో ప్లంబర్లు,సిపిఐ నాయకులు...!

ధర్మవరం,మార్చి13(ప్రభాతవార్త)

ధర్మవరంలో నకిలీ ప్లంబర్స్ యూనియన్ సభ్యులకు యూనియన్ మాటున భూ దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కాపాడుతూ వారి అక్రమ నిర్మాణాలకు లోపాయి కారీగా సహకరిస్తే సహించే ప్రసక్తి ఉండదని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. పట్టణంలోని 650 సర్వే నంబర్ లో ప్లంబర్ యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు కుటుంబ సభ్యుల పేరిట కోట్లాది రూపాయల విలువైన భూములను దోచేసిన సంగతి తెలిసిందేనని. దీనిపై సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయాన్ని దిబ్బంధం చేయగా సదరు భూమిలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంతో పాటు విచారించి అర్హులైన పేదలకు అందేలా చూస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీలు సైతం బేఖాతరు చేస్తూ యూనియన్ నాయకులు నిర్మాణాలు కొనసాగిస్తుండడంపై సిపిఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తాసిల్దార్ ని కలిసి జరుగుతున్న నిర్మాణ పనుల తీరు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు చెప్పినా కూడా నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే మీ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరినట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఆక్రమించిన ప్లాట్లు ఇంటి నిర్మాణాలు ఆపకపోతే శుక్రవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధం చేయాల్సి వస్తుందని వారు తాసిల్దారును హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న తథంగం చూస్తుంటే అక్రమార్కులకు అండదండ లభించడం వెనక భారీ ఎత్తున ముడుపులు మారాయని వారు ఆరోపించారు. అక్రమార్కులను గుర్తించి వారి పైన కేసులు పెట్టేవరకు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని వారు పేర్కొన్నారు. అనంతరం తాహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి, సహాయ కార్యదర్శి రమణ చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ వెంకటస్వామి, ప్లంబర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ, అఖిలభారత యువజన సమైక్య సకల రాజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల్లో ఆత్మ రక్షణ విద్య పట్ల అవగాహన అవసరం- కరాటే మాస్టర్




విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త

అమరాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల యందు ఆరవ తరగతి ,తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆత్మ రక్షణ విద్య పట్ల అవగాహన సదస్సును పాఠశాల ప్రిన్సిపాల్ బిఎన్ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరాటే మాస్టర్ కే.రామచంద్ర పాల్గొని విద్యార్థినులకు ఆత్మ రక్షణ కరాటే విద్య పట్ల అవగాహన కల్పించారు. కరాటే విద్య పట్ల బాలికలు నైపుణ్యత పొందితే శారీరకంగానూ మానసికంగానూ ముఖ్యంగా ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం నందు వైస్ ప్రిన్సిపాల్ వీణమ్మ, పిడిరోజా, పిఈటి భాగ్యమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు. కరాటే విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన మాస్టర్ రామచంద్ర ను అభినందించారు.

## కళింగర పంటను పరిశీలించిన అధికారులు



కలింగర పంటను పరిశీలిస్తున్న అధికారులు

బత్తలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త

నకిలీ విత్తనాలతో మోసపోయి పంట చేతికి అందక, పెట్టిన పెట్టుబడులు దక్కక క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన గుజ్జలమురళి సాగుచేసిన కళింగరపంటను హార్టికల్చర్, వ్యవసాయాధికారులు పరిశీలించారు. గురువారం మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామంలో మురళి సాగు చేసిన కళింగర తోటను హార్డెక్చలర్ అధికారిణి అమరేశ్వరి. వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, గ్రామవ్యవసాయ సహాయకులు నాగార్జున కలిసి పరిశీలించారు. బుధవారం నకిలీ విత్తనాలు అంటగట్టిన శ్రావణి ఫర్టిలైజర్స్ దుకాణంముందు మురళి క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు గ్రామంలో పర్యటించి రైతు సాగుచేసిన వివరాలు. పెట్టుబడులు గ్రామ సర్పంచు గుజ్జల రమాదేవి. ఇతర రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మురళి 3.74 ఎకరాలలో కళింగర పంట ఖిమాక్స్ఖి రకంను నవంబర్ 27వ తేదీన నాటడం. జరిగిందన్నారు. పంట కాల పరిమితి 70 75 రోజులు అన్నారు. కాల పరిమితి దాటినప్పటికీ కాయ లోపల తెలుపు రంగులో ఉండడంతో వ్యాపారస్తులు ఎవ్వరూ కొనుగోలు చేయడానికి ముందుకు రావడంలేదని, నకిలీ విత్తనాలు అంటగట్టం వల్లనే ఇలా జరిగిందని, తద్వారా పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతు ఆత్యహత్యాయత్నంకు పాల్పడినట్లు గ్రామస్తులు ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వారు తెలిపారు.

# 16 నుంచి వై.రాంపురంలో ఎర్రితాతస్వామి బ్రహ్మోత్సవాలు

- 17న సాయంత్రం స్వామి బ్రహ్మ రథోత్సవం, 18 పరుష

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



వై.రాంపురం గ్రామంలోని ఎర్రితాతస్వామి ఆలయం



ఎర్రితాతస్వామి మూలవిరాట్ (ఫైల్‌ఫోటో)

మండల పెద్ద కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని వై.రాంపురం గ్రామంలో వెలసిన ఎర్రితాతస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ మాసం బహుళ విదియ ఈనెల 16వ తేదీ ఆదివారం నుండి బహుళ చతుర్ధశి 18వ తేదీ మంగళవారం వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త పయ్యావుల శ్రీనివాసులు, గ్రామ ప్రజలు తెలిపారు. 16న ఉదయం 7 గంటలకు మహాగణపతి పూజ, ఎర్రితాతస్వామి వారి మూలవిరాట్ మహన్యా రుద్రాభిషేకం, బిల్వార్చన, విభూతి, మహామంగళహారతి, అన్నదానం, సాయంత్రం 7 గంటల నుండి వేద పండితులచే ప్రధాన దేవతపూజ, నవగ్రపూజ, గణపతి హోమం, రుద్రహోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం జరుగనుంది. 17వ తేదీన సోమవారం సూర్యోదయం బ్రహ్మిముహుర్తంలో 5 గంటలకు బసవ ఉత్సవం, కళశపూజ, బదిదానం, మహా మంగళహారతి, తీర్థప్రసాదములు, అన్నదాన కార్యక్రమం జరుగనుంది. సాయంత్రం 5 గంటల నుండి ఎర్రితాతస్వామి మహారథోత్సవం జరుగనుంది. 18న మంగళవారం స్వామివారికి సుప్రభాతసేవ, పునఃపూజా కార్యక్రమాలు, పరుష, మహాప్రసాదం కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## ఈనెల 15 లోపు జ్ఞానభూమి పోర్టల్ నందు వెబ్ ఆప్షన్ పూర్తి చేయాలి.

డిఎస్ డబ్ల్యుఓ శివ రంగ ప్రసాద్

కొత్తచెరువు మార్చి13 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ అమరావతి వారి ఉత్తర్వులు మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి మరియు భోజనం సదుపాయంతో కూడిన ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఐ .శివగంగ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలపారు ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు ప్రవేట్ శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇచ్చేటప్పుడు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు ఇప్పటికే 1000 మంది షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు తమ వెబ్ ఆప్షన్లను పూర్తి వేశారు షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు వెంపానేల్డ్ కోచింగ్ సంస్థలకు వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా వారి ప్రాధాన్యతను ఎన్నుకోవాలి షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులందరూ ఈనెల 15వ తేదీ లోగా తమ వెబ్ ఆప్షన్ లను జ్ఞానభూమి మరియు https://mdfc.apcfcss . నందు పూర్తి చేయాలని ఆయన తెలిపారు

## ఉచిత చల్లని మినరల్ వాటర్ కేంద్రం ప్రారంభం

- హాజరైన గవిమఠం ఉత్తరాధికారి, సీఐ, ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



ఉచిత చల్లని మినరల్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉత్తరాధికారి, సీఐ తదితరులు

పట్టణంలోని అగ్ని మాపకశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న జై కిసాన్ అగ్రో ట్రేడర్స్ వద్ద ఉచిత చల్లని మినరల్ వాటర్ కేంద్రం ప్రారంభమైంది. ప్రతి ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా జై కిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్, రజనికుమారి దంపతుల కొడుకు అక్రాంత్ ఋషి, కుమార్తె మనస్వి జన్మదినాన్ని పురస్కరించుకొని జై కిసాన్ అగ్రో ట్రేడర్స్, జై కిసాన్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చల్లని మినరల్ వాటర్ కేంద్రాన్ని గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, ఓంశాంతి కోఆర్డినేటర్ పుష్ప అక్కా, యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్దననాయుడు, పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ వేసవి ఎండలు మండిపోతున్నాయని, వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి 8 సంవత్సరాలుగా చల్లని మినరల్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, ఎల్ఐసీ గోవిందు, రెడ్డిమాసి సత్యనారాయణ, సి.నాగేశ్వరరావు, ఆపద్బాంధవ ట్రస్టు అధ్యక్షులు వేల్పుల మురళి, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్తూరు శంకర్, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు చరణ్, విడపనకల్లు రైతులు షాజహాన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ రిజర్వుడు స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు


-మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్

గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలోని మున్సిపాలిటీ రిజర్వుడు స్థలాలను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్ గురువారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. మున్సిపాలిటీకి చెందిన స్థలాలు, అప్రూవ్డ్ లే అవుట్, రిజర్వుడు ఖాళీ స్థలాలను ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పలుచోట్ల ఆక్రమణకు గురైన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## రూ.10.5లక్షలు రికవరీ చేసినందుకు ఎస్సైని సన్మానించిన గ్రామస్తులు

కనేకల్లు, మార్చి 13 ప్రభాతవార్త:



ఎస్సై మరియు కానిస్టేబుల్ లను సన్మానిస్తున్న గ్రామస్తులు

కనేకల్లు మండలం సొల్లాపురం గ్రామం నందు మార్చి మూడో తేదీనా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సోమప్ప దుండగులు రూ.12లక్షలు దోసుకెళ్లారు. రాయదుర్గం సిఐ వెంకటరమణ కనేకల్ ఎస్సై నాగమధు సిబ్బందితో కలిసి వారం రోజులు పాటు అహర్నిశలు శ్రమించి రూ.10.5లక్షలు రికవరీ చేసి అప్పగించినందుకు కనేకల్ పోలీస్ స్టేషన్ లో గురువారం సొల్లాపురం గ్రామస్తులు ఆలయ కమిటీ వారు ఎస్సై నాగమధుకు కానిస్టేబుల్ సురేష్‌కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. పలువురు ఎస్ఐ నాగమధుకు ధన్యవాదాలు తెలిపారు.

# మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి



కాలనీవాసులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణం శివారు ప్రాంతంలోని వీరారెడ్డికాలనీలో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో వందలాది కుటుంబాలకుపైగా నివాసం వుంటున్నారని అయితే తమకు మౌళిక వసతులు లేవని కాలనీవాసులు ఆయనతో మొరపెట్టుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. స్థానికంగా వున్న సమస్యల గురించి సమగ్రంగా తనకు నివేదిక పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఓబులేసు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హైవేకు భూసేకరణ కోసం గౌనివారిపల్లి రైతులతో గ్రామసభ

-పుట్టపర్తి ఆర్డీఒ సువర్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఒ

గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి గ్రామంలో గురువారం పుట్టపర్తి ఆర్డీఒ సువర్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. నేషనల్ హైవే 716కు రోడ్డు నిర్మాణం కోసం అదనంగా అవసరమైన 3.64 ఎకరాల భూమి సేకరణ నిమిత్తం గ్రామంలోని రైతులతో ఆర్డీఒ సువర్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న రైతులతో పాటు తహశీల్దార్ మారుతిప్రసాద్, విఆర్ఒ, సర్వేయర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బూదిలి హరిజనవాడ తొలగింపుపై పరిశీలన

-బూదిలి ఎస్సి కాలనీవాసులతో మాట్లాడిన పుట్టపర్తి ఆర్డీఒ సువర్ణ

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఆర్డీఒ

మండలంలోని బూదిలి ప్రధాన రహదారి సమీపంలోని ఎస్సి కాలనీ తొలగింపుపై స్థానిక కాలనీవాసులతో పుట్టపర్తి ఆర్డీఒ సువర్ణ పలు విషయాలపై చర్చించారు. నేషనల్ హైవే 342 రోడ్డు నిర్మాణంలో భాగంగా బూదిలి బస్టాండ్ వద్ద గల ఎస్సి కాలనీ రోడ్డు విస్తరణకు అవసరమై సంబంధిత నివాస ప్రజలకు నష్టపరిహారం సైతం ఇదివరకే చెల్లించడంజరిగింది. అయితే నష్ట పరిహారం చెల్లించిన వారి ఇళ్ల తొలగింపు కార్యక్రమాలకు సంబంధించి గురువారం ఆర్డీఒ సువర్ణ స్థానిక రెవిన్యూ అధికారులు, పోలీసుఅధికారులతోకలిసి ఆప్రాంతంలో పర్యటించారు. ఈకార్యక్రమంలో స్థానికప్రజలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త



స్మశానవాటికను శుభ్రం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్డులో వున్న హిందూ స్మశానవాటికను గురువారం మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. దాసరి కాలనీవాసులు స్మశానవాటిక శుభ్రపరచాలని బుధవారం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియాలు సిబ్బందిచే శుభ్రపరిచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రహదారుల ఏర్పాటు, వీధిలైట్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త




నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో పైన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రముఖ కవయిత్రి కుమ్మర మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్కృతంలో వున్న రామాయణమును మొల్ల తెలుగులో ఆరు కాండాలతో రచించిందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జెన్నే కళ్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, షెక్షావలి, నారాయణరెడ్డి, శామ్యూల్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు చూడకనే.... అనంత లోకానికి గిరిజన మహిళ

-కరావులపల్లి తాండాలో విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త



సంఘటనా స్థలంలోనే మృతి చెందిన మహిళ

మండలంలోని కరావులపల్లి తాండాలో గురువారం శ్రీరామ్‌నాయక్ భార్య తిప్పిబాయి (47) అనే మహిళ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. వివరాలు ఇలా వున్నాయి. కరావులపల్లి తాండాకు చెందిన తిప్పిబాయి గురువారం తన నివాసంలో నీటి తొట్టి నుంచి మోటర్ ద్వారా నీటిని వెలికి తీసేందుకు వైర్ల ద్వారా మోటర్ ఆన్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించారు.

# పిల్లలపై లైంగిక నేరాలను నిరోధించడం మనందరి బాధ్యత

**- న్యాయ విజ్ఞాన సదస్సులో మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి**



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

పిల్లలపై లైంగిక నేరాలను నిరోధించడం మనందరి బాధ్యతని ఉరవకొండ మున్సీఫ్ మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మెన్ డి.దుర్గాకళ్యాణి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్



హాజరైన ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది

డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయసుగల పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టడానికి, బాధితులకు రక్షణ కల్పించడానికి, నేరస్థులకు శిక్షలు విధించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడిందన్నారు. పిల్లలు ఇళ్లతోపాటు బయట, పనిచేసే ప్రదేశం, పాఠశాలలు, కళాశాలల్లో లైంగిక వేధింపులకు గురవుతున్నారని అనేక సర్వేలు చెబుతున్నాయని వాటి నియంత్రణకుగాను పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా పిల్లలు లైంగిక వేధింపులకు గురైతే మండల న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. ఫోక్స్ చట్టం గురించి పిల్లలకు అవగాహన కల్పించాలని మేజిస్ట్రేట్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి, ఎస్ఐ పి.జనార్ధననాయుడు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మొండి బకాయి దారులకు కర్ణాటక బ్యాంకు ఓటిఎస్ సౌకర్యం

**- 75 లక్షలు రైతుల మొండి బాకీలు - మేనేజర్ శ్రీ హరికిషోర్**

అగళి, మార్చి 13 ప్రభాతవార్త

ఓటిఎస్ కింద వడ్డీ మాఫీ చేయడానికి కర్ణాటక బ్యాంకు శాఖ రైతులకు శుభ వార్తను అందించింది. రెండు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ సంవత్సరాలు రైతులు రుణాలు తీసుకుని వడ్డీ కూడా చెల్లించక లక్షలాది రూపాయలు మొండి బకాయిలు పడ్డాయని కర్ణాటక బ్యాంకు మేనేజర్ శ్రీహరికిషోర్ తెలిపారు. ఓటిఎస్ (వన్‌టైమ్ సెటిల్‌మెంట్) ప థకాన్ని ద్వారా రుణాలకు వర్తింప చేస్తామని మేనేజర్ తెలిపారు. వడ్డీలో మంచి రాయితీ ఇచ్చి పంట రుణాలను క్లోస్ చేస్తామని ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 25-3-2025 వరకు ఓటిఎస్ పథకం ఉంటుందని కావున మొండి బకాయిలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు. అగళి కర్ణాటక బ్యాంకులో దాదాపు 75 లక్షల వరకు పంట రుణాలు మొండి బకాయిలుగా ఉన్నాయని తెలిపారు.

# సూపర్-60లో మొదటి ర్యాంక్ చందన

అగళి, మార్చి 13 ప్రభాతవార్త



ర్యాంకర్లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సూపర్-60 ప్రథమ ర్యాంకు, మంచి ర్యాంకులు సాధించి చందన కైవసం చేసుకుంది. ద్వితీయ ర్యాంకు విశ్వనాథ్, తృతీయ ర్యాంకు ప్రణీత్, నాల్గవ ర్యాంక్ నేహారెడ్డి, 5వ ర్యాంకు లక్ష్మి, 6 నందుశ్రీ, 7వ ర్యాంకు దర్శిని ఈ సూపర్ 60లో మంచి ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించారని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడుతోపాటు ప్రధానోపాధ్యాయులు దాసప్ప, ఉపాధ్యాయులు సూపర్ 60లో ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రధానమంత్రి సూర్యోదయ స్కూల్

అగళి, మార్చి 13 ప్రభాతవార్త





సూర్యోదయ స్కూల్ గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి ఆదర్శ పాఠశాల ఇప్పుడు ప్రధానమంత్రి సూర్యోదయ స్కూల్ (పిఎంశ్రీ) స్కూల్‌గా మార్పు చేసినట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఈ పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు ఉన్నాయి. 13-3-2025 నాటికి కేవలం 30 మంది సీటు కోసం దరఖాస్తులు చేశారు. 31-3-2025లోపు మిగిలిన సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు. ఎమ్మార్సిలో సంప్రదిస్తే వివరాలను తెలియజేస్తారు. 20-4-2025నాడు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంఈఓ ప్రిన్సిపాల్ జాఫర్ కలిపి టెస్ట్‌ను కండక్ట్ చేస్తారు. మెరిట్ ఉన్నవారికి మాత్రమే స్కూల్‌లో అడ్మిషన్ చేసుకుంటారు. కావున సూర్యోదయ స్కూల్ గురించి బ్యానర్ ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా ఎంఈఓ కార్యాలయంలో అవగాహన కల్పిస్తున్నారు. ఉచిత కోచింగ్ కూడా మోడల్ స్కూల్‌లోనే ఇస్తారు. ఈ విషయాన్ని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. ఈ మంచి పాఠశాలలో సీట్లు పొంది మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

బత్తలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త



కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా కవయిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కుమ్మరుల ఆడపడుచు తొలి తెలుగుమహిళాకవయిత్రి ఆతుకూరిమొల్లమాంబ జయంతిని రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూచించడంతో మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కవయిత్రి మొల్లమాంబ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారని, కుమ్మర కుల వృత్తుల గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఈఓఆర్డి క్రిష్టప్ప, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంటు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటకలో జరిగే హోలీ వేడుకలకు రూపానాయక్ తండా బంజారాలు

**- ప్రభుత్వ ఆహ్వానం మేరకు సంప్రదాయ దుస్తుల్లో పయణం**



ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తాన్‌వలీతో రూపానాయక్‌కు చెందిన బంజారాలు

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రం కొప్పల తాలుకాలోని బహుదూర్‌బండ గ్రామంలో రెండు రోజులపాటు జరిగే హోలీ వేడుకలకు వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాకు చెందిన బంజారాలు సంప్రదాయ దుస్తులు, డాల్, తల్వార్లతో గురువారం తరలివెళ్లారు. కర్నాటక ప్రభుత్వం తండా డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బహుదూర్‌బండ గ్రామంలో అధికారికంగా హోలీ వేడుకలు నిర్వహిస్తోంది. రూపానాయక్ తండాకు చెందిన బంజారాలు సింధూ నాగరికత నుండి నేర్చుకున్న సనాతన హిందూ సంప్రదాయాలు, గిరిజన సంస్కృతి పరిరక్షణకు చేస్తున్న కృషిని గుర్తించిన కర్నాటక ప్రభుత్వం హోలీ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానం పంపిందని బంజారా సంఘం ప్రతినిధి ఎస్.కె.కేశవనాయక్ తెలిపారు. హోలీ వేడుకల్లో గిరిజనుల జీవన విధానం ఉట్టిపడేలా ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం ప్రతినిధులు ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్, రమావత్ లక్కనాయక్, వి.నరసంగనాయక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్‌నాయక్, పి.వాల్యనాయక్, రమావత్ దేవులా నాయక్, కె.రమేష్‌నాయక్, ఆర్.వి.రూపానాయక్, ఎం.దాసునాయక్, డి.శీనా నాయక్, ఆర్.భాగ్యనాయక్, ఎం.రామదాస్‌నాయక్, ఎస్.లక్ష్మనాయక్, జి.సోమ్లానాయక్, ఆర్.ధర్మానాయక్ తదితరులు ఉన్నారు.

# సాంకేతికతతో జాతికి ఉపయోపడే ఆవిష్కరణలు చేయండి

**- జేఎన్‌టీయూ ఇవాల్యుయేషన్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగప్రసాద్**

**- ఘనంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం**

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త





కళాశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూ ఇవాల్యుయేషన్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగప్రసాద్

సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులు జాతికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని జేఎన్‌టీయూ ఇవాల్యుయేషన్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగప్రసాద్ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం,





ఉద్యోగ విజయోత్సవ దినోత్సవంలో ఉద్యోగ నియామక పత్రాలు చూపుతున్న విద్యార్థులు

ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమాలు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ అధ్యక్షతన ఘనంగా జరుగగా ఆయన ముఖ్య అతిథిగానూ, ఉరవకొండ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సబ్ డివిజినల్ ఇంజనీర్ ఎం.సాలప్ప విశిష్ట అతిథిగానూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణ నియామకాలు, ఉద్యోగాల కల్పనలో విశిష్ట గుర్తింపు సాధించిందని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎల క్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు 15 మంది చెన్నైలోని రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీలో, ఒక సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి చెన్నైలోని పర్ఫెక్ట్ సర్వేయర్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపిక కావడం శుభ పరిణామమని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ నియామకాధికారి అలీహాఫ్ హుస్సేన్, వివిధ శాఖాధిపతులు వై.సురేష్‌బాబు, నరసింహారెడ్డి, డాక్టర్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురానికి తరలివెళ్లిన జన సైనికులు

**- నేడు జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం**

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



పిఠాపురంకు తరలివెళుతున్న జనసైనికుల దృశ్యం

ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పిఠాపురానికి తరలివెళ్లారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయం నుండి జనసైనికులు వివిధ వాహనాల్లో పార్టీ అధ్యక్షుడు, అహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ నాయకత్వంలో, నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో పయణమయ్యారు. పిఠాపురంలో పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగనున్న విషయం తెలిసిందే.

# 23న తిరుపతిలో జరిగే 'రాయలసీమ మాలల సింహ గర్జన'ను జయప్రదం చేయండి

**-హలోమాల ఛలో తిరుపతి పోస్టర్లు విడుదల చేసిన మాలమహానాడు, జైభీమ్ యువజన సంఘం**

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



హలోమాల ఛలో తిరుపతి కార్యక్రమం కరపత్రాలు విడుదల చేస్తున్న మాలలు

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 23వ తేదీన తిరుపతిలో జరిగే 'రామలసీమ మాలల సింహ గర్జన'కు మాలలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోలక బాలరామాంజినేయులు పిలుపునిచ్చారు. పట్టణంలోని 4వ వార్డు మాలవీధిలోని భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద మాలమహానాడు, జైభీమ్ యువజన సంఘం సభ్యులు హలోమాల ఛలో తిరుపతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024 ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు జస్టిస్ చంద్రచూడ్ 7 మంది న్యాయమూర్తులో ఇచ్చిన తీర్పు అనేకన్నా సలహాలు, సూచనలు, రాజ్యాంగ వ్యతిరేకం, ఆర్టికల్ 341కు విరుద్ధమన్నారు. ఇది మోదీ ప్రభావిత తీర్పు అంతేకాని రాజ్యాంగ పరంగా ఇచ్చిన తీర్పు కాదన్నారు. మాలలపై కేంద్ర, రాష్ట్రలు కత్తికట్టాయని, ఒక కులానికి కొమ్ము కాస్తున్నారన్నారు. ఈ సమయంలో మాలల సంఘటిత శక్తిని చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణను, కమీషన్లను రద్దు చేయాలని, పెరిగిన జనాభా మేరకు రిజర్వేషన్లు పెంచాలని, 2,50,000 బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్న ప్రధాన డిమాండ్లతో తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్‌లో మాలల సింహగర్జన జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, కార్యనిర్వాహఖ సభ్యులు బండారు మోహన్, సన్నీ, రాజ్‌కుమార్, హనుమేష్, మల్లికార్జున, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల మండలంలో....ఆరు జెర్సీ ఆవులు చోరీ

**రూ, 4.50 లక్షల విలువైన ఆవులు.....**

**4 వ్యక్తులపై కేసు నమోదు**

గోరంట్ల,మార్చి 13 ప్రభాతవార్త





పట్టణంలోని ఫిబ్రవరి 22వ తేదీన రాత్రిలో 4 లక్షల 50 వేల విలువగల ఆరు జెర్సీ ఆవులను ఎత్తుకెళ్లినట్లు బాధ్యత పశువుల యజమాని బూచేపల్లి వెంకటేష్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు, అయితే బత్తలపల్లి మండలం చిన్న రాయపట్నం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆవులు కొనుగోలు చేయడానికి కొద్దిరోజుల ముందు వచ్చి చూసి వెళ్లడం జరిగిందని అయితే వారికి బేరం కుదరకపోవడంతో ఇవ్వలేదని మళ్లీ 22వ తేదీన 6 జెర్సీ ఆవులు ఒకేసారి చోరీకి గురి కావడంతో నలుగురు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో బాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు.

# నిధులు దుర్వినియోగం తో టీచర్ సస్పెండ్

కొత్తచెరువు మార్చి13 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా కదిరి మండలం దిగువపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఎస్ జి టీచర్ కే. ఓబులేసు నిధులు దుర్వినియోగం చేయడంతో గురువారం సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జీ కృష్ణప్ప తెలిపారు కదిరి మండలం దిగువపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ఎస్జీ టీచర్ గా పనిచేస్తున్న కే .ఓబులేష్ మనబడి మన భవిష్యత్తు కి కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు నిరూపితం కావడంతో కదిరి మండల విద్యాశాఖ అధికారులు 1 2 పూర్తిస్థాయిలో విచారించి వారి నివేదిక మేరకు టీచర్ ఓబులేష్ ను విధులు నుంచి సస్పెండ్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డీఈవో తెలిపారు.

# రేపు ప్రజా దర్బార్ కార్యక్రమం...

రాయదుర్గం, మార్చి 13 ప్రభాతవార్త:

రేపు(శనివారం) ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆర్జీలు స్వీకరిస్తున్నట్లు గురువారం తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రజా దర్బార్‌ను శనివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ నసనకోట ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

రామగిరి, మార్చి 13 ప్రభాతవార్త



ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానంలో 38 రోజులకు హుండీ లెక్కించగా రూ.2.58.410 వచ్చిందని ఆలయ ఈఓ బి.ఆర్. వెంకటేషులు తెలియజేశారు. హుండీ లెక్కింపు సందర్భంగా జిల్లా దేవాదాయశాఖ అధికారి నరసింహరాజు, పోలీసు సిబ్బంది, బ్యాంకు, ముత్యాలమ్మ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో రాణిస్తున్న ఘనత మహిళలదే

**- ఏఎల్‌పి రిజియా - వెంకటాద్రి పల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

బెలుగుప్ప, మార్చి 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎఎల్‌పి కోఆర్డినేటర్ రిజియా

ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణిస్తున్న ఘనత మహిళలకు దక్కుతుందని ఏఎల్‌పి కోఆర్డినేటర్ రిజియా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటాద్రి పల్లిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శాలిని అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





కార్యక్రమానికి హాజరైన మహిళలు

అతిథిగా కార్తిక్ కుమార్‌రెడ్డి, లేడీ డాక్టర్ ప్రియాంకలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆ గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. అన్ని రంగాల్లో మహిళలు క్రీడా, సైనిక, ఉద్యోగాలలో భాగస్వాములు అవుతున్నారని, మహిళలమను ప్రోత్సహించడం, వారి హక్కులను గురించి తెలియజేయడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిసంవత్సరం నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఎంఎల్‌టి శాలిని మాట్లాడుతూ.. అభివృద్ధిలో మహిళలు పురుషులతో సమానంగా భాగస్వాములై పోటీ పడుతున్నారు. వచ్చిన మహిళలకు క్రీడల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ హరీష్, మహిళా సంఘాల లీడర్లు, కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వీర ఓబమ్మదేవి దిబ్బాలు మహోత్సవం

రామగిరి, మార్చి 13 ప్రభాతవార్త





ప్రత్యేక అలంకరణలో వీర ఓబమ్మ అమ్మవారు, లక్ష్మినరసింహస్వామి

మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో వెలసిన వీర ఓబమ్మ, లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో వీర ఓబమ్మ దిబ్బాలు మహోత్సవం గురువారం ప్రారంభమైంది. పూబండు కార్యక్రమంతో ప్రారంభించగా పాల కావళ్ల రామగిరి, కురాకులపల్లి తదితర గ్రామాల నుంచి ఆలయానికి చేరుకున్నారు. రామగిరి నుంచి అక్కమ్మగార్లు సిద్దేశ్వరస్వామి, నరసింహస్వామి విగ్రహాలను ఊరేగింపుగా గరిమేకలపల్లి గ్రామానికి తీసుకొచ్చారు. అదే విధంగా కురాకులపల్లి నుంచి శాస్త్ర పల్లెమ్మ, వీర పాపయ్యస్వామిలను తీసుకువచ్చి వీర ఓబయ్యస్వామిలను గ్రామానికి చేర్చారు. ఈ సందర్భంగా గ్రామంలో దేవుళ్ల ఊరేగింపులతో గ్రామం కళకళలాడింది. కాగా శుక్రవారం దిబ్బాలు మహాపూజా కార్యక్రమంతోపాటు ఉట్ల పరుస నిర్వహించడం జరుగుతుందని ఆలయ పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది పాల్గున మాసం శుక్లపక్షం పౌర్ణమి రోజు ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# సైన్సు దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, పథకాల ప్రధానం

**-ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా కార్యక్రమం**



సర్టిఫికేట్లు అందుకున్న విద్యార్థులు

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

గతనెల 28వ తేదీన జరిగిన జాతీయ సైన్సు దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, పతకాల ప్రధానోత్సవం గురువారం మండల పరిధిలోని ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.వి.నాగమంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రతి ఏడాది తరహాలో క్రియ సంస్థ పంపిన సర్టిఫికేట్లు, పతకాలను విద్యార్థులకు పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి.వి.నాగమంజుల మాట్లాడుతూ జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా విజ్ఞాన ప్రదర్శనను చక్కగా నిర్వహించడం జరిగిందన్నారు. కాకినాడకు చెందిన క్రియ అనే సంస్థ సైన్సు దినోత్సవం నిర్వహించిన పాఠశాలలను గుర్తించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, ప్రోత్సాహకాలను అందించడం ఆనవాయితీగా కొనసాగుతోందని సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు బండి శ్రీనివాసులు, యం.రామమోహన్, ఎల్.పద్మజ, ఎస్.రేణుకాదేవి, శివవంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి తగ్గించండి. ఎంపీడీవోకు విన్నవించిన పంచాయతీ కార్యదర్శులు.

కనగానపల్లి మార్చి 13 ప్రభాతవార్త



ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రభుత్వం 13 రకాల సర్వేలు 26 ప్రభుత్వ పనులతో నిత్యం పని ఒత్తిడితో మానసిక వేదనకు గురి అవుతున్నామని పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఎంపీడీవో అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిరోజు ఎన్నో రకాల పనులు చేయాలని ఆదేశించడంతో తామంతా చాలా పని ఒత్తిడికి మానసిక ఒత్తిడికి లోనై ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ప్రభుత్వం మా సమస్యలను పరిగణలోకి తీసుకొని పని భారం తగ్గించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, వెంకటరాముడు, రఘు రామిరెడ్డి, జయచంద్ర, ఎస్వీ రమణ, బ్యాల్ల నాగార్జున, హరి, విశ్వనాథ్, మోహన్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కండి

**- బాలుర వసతిగృహం సందర్శనలో వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా**

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త



హాస్టల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా

భయం విడనాడి పరీక్షలను ప్రశాంతంగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా విద్యార్థులకు సూచించారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బారుల వసతి గృహాన్ని గురువారం సాయంత్రం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ఇస్తున్న ప్రత్యేక శిక్షణ గూర్చి తెలుసుకొని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వసతి గృహాల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించి మండలానికి, వసతి గృహానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారి శ్రీనివాసులు, ట్యూటర్లు మల్లికార్జున, భాష, క్రాంతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

చిలమత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త



స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరులో వెలసిన కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణం ఉభయందారులుగా కర్రె కేదార్ దంపతులు వ్యవహరించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించారు. కల్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**నేడు రథోత్సవం :** కనుమ భూనీళా సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీస్వామివారి బ్రహ్మరథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, దూళోత్సవం నిర్వహించనున్నారు. రథోత్సవంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని రథోత్సవం కమిటీ సభ్యులు తెలియచేశారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మునీర్‌అహమ్మద్ ఆధ్వర్యంలో ముందస్తుగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. తిరుణాలలో ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# హైజినిక్ కిట్ల పంపిణీ

చిలమత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద వున్న సమర్ధనం ట్రస్ట్ దివ్యాంగుల సంస్థలో దివ్యాంగ విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం హైజినిక్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో వ్యక్తిగత పరిశుభ్రతకు ఉపయోగకరమైన బట్టల సబ్బులు, స్నానపు సబ్బులు, కొబ్బరినూనె, టూత్ పేస్ట్, షేవింగ్ కిట్, మహిళలకు సానిటరీ ప్యాడ్స్ తదితర వస్తువులు వుంటాయన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మాట్లాడాతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిశుభ్రంగా వుంటూ రోగాల బారిన పడకుండా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సమర్ధనం ట్రస్ట్ సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రమేష్, రెడ్ క్రాస్ మెంబర్ శ్రీకుమార్‌రెడ్డి, మొబిలైజర్ రామాంజి, ప్లేస్మెంట్ అధికారి ఎర్రిస్వామి, ట్రైనర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

